క్లుప్తంగా

వడ్డె ఓబన్న సేవలు ఎనలేనివి



వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : స్వతంత్ర పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అంగరక్షకుడుగా, సైన్యాధ్యక్షుడుగా ఓబన్న వీరోచిత పోరాటం చేశాడని, ఆయన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎంబీసీ కార్పొరేషన చైర్మన్ జైపాల్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని జెడ్పీ స్కూల్ పక్కన ఏర్పాటు చేసిన వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. వల్లెపు ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విగ్రహ దాత ఇరుగుదిండ్ల వెంకటేష్, వడ్డెర సంఘం నాయకులు సత్యనారాయణ, ఎత్తర అంతయ్య, లక్ష్మన్,దండుగుల వెంకటయ్య, బొంతు సుధాకర్, వల్లపు వెంకటేష్, అంజయ్య, శ్రీను, ఐలయ్య, నరేష్, సంతోష్, సత్తయ్య, స్వామి, యాదగిరి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పాల్గొన్నారు.

భగీరథ మహర్షి జయంతి

భువనగిరిటౌన్ : శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకకు కలెక్టర్ హనుమంతరావు హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి: మండలంలోని బీబీనగర్, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో దేవరప్పల పృథ్వీరాజ్, నాయకులు రాచమల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సుదాకర్‌గౌడ్, బొక్క జైపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవికుమార్, బాలచందర్, సంతోష్‌రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భువనగిరి: మండలంలోని చందుపట్ల గ్రామంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు మాటూరి శివ తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోచ్చమ్మ వాడలో తోట కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, పట్టణ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, యశీల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కొండల్‌రెడ్డి, తాడూరి భిక్షపతి, తాడెం రాజశేఖర్, గోపాల్ తదితరులు ఉన్నారు.

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్రకమిటీ సభ్యుడిగా స్వామి



రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి స్వామి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనకు నియామక పత్రం అందుకున్నారు.

కుక్కల దాడిలో 13 మేకలు మృతి

సంస్థాన్ నారాయణపురం: కుక్కల దాడిలో 13 మేకలు మృతిచెందాయి. సంస్థాన్ నారాయణపురం మండలం బట్టోనిబావి గ్రామానికి చెందిన ఈదుల నర్సింహ శనివారం రాత్రి మేకలను తన వ్యవసాయ బావి వద్ద కొట్టంలోకి తోలాడు. ఆదివారం తెల్లవారుజామున వెళ్లి చూసేసరికి 13 మేకలు మృతి చెందాయి. మరో 10 మేకలకు తీవ్రగాయాలయ్యాయి. కుక్కలు దాడి చేయడంతోనే మేకలు మృతిచెందినట్లు తెలిపాడు. సుమారు రూ.2లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



ఆత్మకూరు(ఎం) : ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొదుబావిగూడెం–ఉప్పలపహడ్ గ్రామాల మధ్య రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ట్రాన్స్ ఫార్మర్‌కు ఉన్న వైర్లు చేతికి అందేవిధంగా ఉండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కకు మార్చి ఎత్తు దిమ్మె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో ఇళ్ల మధ్యలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సిమెంట్ స్లంభం శిధిలావస్థకు చేరి ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉంది. అలాగే మల్యాలలో జనవాసాలలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో సైతం ప్రమాదం పొంచి ఉంది. జనవాసాల మధ్య ఎలాంటి రక్షణ కంచె లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు జంకుతున్నారు.



బొమ్మలరామారం : రామలింగంపల్లిలో జనవాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ టాన్స్‌ఫార్మర్



మల్యాలలో అంగన్‌వాడీ స్కూల్ పక్కన..

జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి: జాతీయ నాయకులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేష్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వరరెడ్డి, మహమ్మద్ ఇలియాస్, ఫక్కీర్‌కొండల్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, ర్యాకల శ్రీనివాస్, బర్రె జహంగీర్, ఎర్ర కలమ్మ, శ్రీరాములు, హరిబాబు, రాజలింగం, అశోక్, చిందం మల్లికార్జున్, సామల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలివేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

భూదాన్‌పోచంపల్లి : ఆపరేషన్ కగార్‌ను నిలివేసి శాంతిచర్చలు జరపాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మావోయిస్టులు శాంతిచర్చలకు వస్తామని చెబుతున్న, కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపకుండా వారిని పిట్టలను కాల్చినట్టు చంపడం దారుణమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు, గందమల్ల రిజర్వాయర్, దిండి, బస్వాపూర్ ప్రాజెక్టులను పూర్తి చేసి కరువు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీరందించాలన్నారు. స్థానిక సీపీఐ నాయకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురుమిద్ద శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి గోదళ్ల భూషణ్‌గౌడ్, జిల్లా కౌన్సిల్‌సభ్యులు పబ్బు యాదయ్య, బచ్చనిగోని గాలయ్య, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, రైతుసంఘం నాయకుడు సుర్కంటి సాయిరెడ్డి, సహాయకార్యదర్శి మునుసూరి రాములు, వలందాస్ సోమయ్య, నర్సింహ, చింతకుంట్ల బుచ్చిరెడ్డి, గుర్రు బాలయ్య, సంగెం గణేశ్, శివ, సీత సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2003–04 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, బీఎస్‌రెడ్డి, కోటయ్య, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు శేషు, కృష్ణ, వెంకటేష్,పూర్ణచందర్, ప్రదీప్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం ప్రాథమికోన్నత పాఠశాల 1999–2005 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మయ్య, యాదగిరి, వీరయ్య, పవన్‌కుమార్, జేబున్నిసా, నిర్మల, హేమలత తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దేశవ్యాప్త కులగణన నిర్ణయం చరిత్రాత్మకం



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

మోత్కూరు : జన గణనలో భాగంగా దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ కుల గణన చరిత్ర పుటల్లో నిలిచి పోతుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కులాల పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేసిందని విమర్శించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, దండ శ్రీనివాస్‌రెడ్డి, భీమిడి తిరుమల్‌రెడ్డి, భూత్ అధ్యక్షులు రాదారపు మల్లేషం, బండ నరసింహ, కొంపల్లి గణేష్, కంచర్ల సోమిరెడ్డి, లేల్లాల బాలనర్సయ్య, గుంటి సతీష్, పైళ్ల సతీష్, ఇట్టబోయిన అంజనేయులు, ఉపేందర్, సూతారపు వెంకన్న, గణేష్, ఆళ్ల శివప్రసాద్, శ్యామల నరేందర్, వెండి రజనీకాంత్, సతీష్, కక్కరేని మల్లేష్, సైదులు, మత్స్యగిరి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



రాజాపేట : బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రాజాపేట : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత చేకూరుతుందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పాముకుంట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన క్యార్రమంలో భాగంగా శ్రీ కనకదుర్గా అమ్మవారి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజుగౌడ్, నాయకులు పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, కేదారి, కళ్లెం పాండు, గ్రామస్తులు రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చల్లూరు గ్రామంలో ఆదివారం గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అక్క మహంకాళి, బీరప్ప కామరాతి, చౌడలమ్మ, బుగ్గపోచమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఘనంగా నిర్వహించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రామన్నపేట : మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్పస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ బీరమ్మస్వామి, కామరాతిదేవి, అక్క మహంకాళి, బుగ్గపోశమ్మ విగ్రహాలతోపాటు ధ్వజ స్తంభ ప్రతిష్ఠించారు. వేడుకల్లో పెద్దకురుమ మోటె లక్ష్మన్, శెల్వోజీ ఈతాపుల రాజు, దేవాలయ చైర్మెన్ మోటె మల్లేష్, పెద్దలు గొరిగె బీరప్ప, సిందం లింగయ్య, మోటె అంజయ్య, మిర్యాల మల్లేశం, మోటె మహేష్, బెడిద లింగస్వామి, అయిలయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని మేడికుంటపల్లిలో ఆదివారం రాత్రి మల్లికార్జునస్వామి బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు తీసుకెళ్లి స్వామివారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పన్నాల బాయమ్మ, మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి, నవీన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొడ్రాయి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సాగుభావిమైసమ్మ, మారెమ్మ, ముత్యాలమ్మలకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మల్లారెడ్డిగూడెంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేశం, పాల్వాయి స్రవంతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ, కొండ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామ సభల్లోనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

మోత్కూరు : గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయకుండా కమిటీల పేరుతో దొడ్డిదారిన తమ కార్యకర్తలను ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుగా ఎంపిక చేయడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి



తుర్కపల్లి : తిర్మలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి



చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి



రామన్నపేట : ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు



భువనగిరి : తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు పడమటి జగన్‌మోహన్‌రెడ్డి

తుర్కపల్లి: కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని భువనగిరి ఆర్డీఓ అధికారి ఎం. కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిర్మలాపురం, పెద్దతండా గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద వసతులను, రికార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలకు వచ్చే రైతులకు అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. విధిగా మంచినీరు, షెడ్, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం తడవకుండా టార్పాలన్లను అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం తిరుమలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి అడిగి సమస్యలు తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భానోత్ శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనువాస్, అకుల రమేష్, కొక్కొండ లక్ష్మీనారాయణ, జక్కుల వెంకటేష్, పాండు, వేణు, చాంద్‌పాషా,నర్సింహులు, నాగరాజు, మహేందర్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

భువనగిరి : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని హన్మాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుండడంతో అకాల వర్షాలకు రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాణిక్యరెడ్డి, శ్రీనివాసు,వెంకటేశం, మణికంఠ, బాలకిషన్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

చౌటుప్పల్ : ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున కాంటాల్లో వేగం పెరగాలన్నారు. మిల్లర్లు వేగంగా దిగుమతి చేసుకోవాలని కోరారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈవో ఎరుకల రమేష్, సెంటర్ నిర్వాహకులు అనిల్, మహేష్ ఉన్నారు.

దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

చౌటుప్పల్ రూరల్: దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మండలంలోని ఎనగంటి తండా, అల్లాపురం, మల్కాపురం, దేవలమ్మనాగారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం వారు పరిశీలించారు.అనంతరం వారు రైతులతో మాట్లాడారు. వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ కరంటోతు శంకర్‌నాయక్, ఎండీ.గౌస్‌ఖాన్, పబ్బు శ్రీకాంత్, బోయ వెంకట్, మునుకుంట్ల రాజు,చందు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు త్వరగా చెల్లించాలి

రామన్నపేట : ధాన్యం డబ్బులు త్వరగా చెల్లించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిరిపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఆలస్యం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. గన్నీబ్యాగులు, లారీలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల ప్రధానకార్యదర్శి బోయిని ఆనంద్, సీపీఎం జిల్లాకమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మాజీ వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, బండ జగన్‌మోహన్‌రెడ్డి, నాగటి అంజయ్య, బోయిని మల్లేశం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని హాజీపూర్, ప్యారారం గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో చిమ్ముల రవీందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వట్టిపల్లి గోపాల్, భాస్కర్, మహేష్, పరమేష్ నాయక్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



వలిగొండ : అక్కంపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వలిగొండ: రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పులిగిల్ల, అక్కంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్ , బత్తినిసహదేవ్ గౌడ్, బోళ్ల శ్రీనివాస్, వెంకన్న గౌడ్, చిలుకూరి సత్తిరెడ్డి, కొండూరు సాయి,బత్తిని వరుణ్ , దేశిరెడ్డి వీరారెడ్డి, నిమ్మల కృష్ణ, వెంకటేష్, మచ్చ గిరి, సంతోషి రెడ్డి, ప్రసాద్, రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ పరి రక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సూరారం నవీన్‌కుమార్, అండెం పిచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మంగపండ్ల మల్లయ్య, కప్పల లింగయ్య, నర్సయ్య, అంజయ్య, మల్లయ్య, మహేందర్, నవీన్, భిక్షమయ్య, నాగరాజు, రవి పాల్గొన్నారు.

సర్వీస్‌రోడ్లను వెడల్పు చేయాలి

భువనగిరిటౌన్ : భువనగిరి చెరువు కట్ట నుంచి రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయం వరకు, స్వర్ణగిరి టెంపుల్ నుంచి టీచర్స్ కాలనీ వరకు ఉన్న సర్వీస్ రోడ్డును వెడల్పు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరిలో స్వర్ణగిరి ఆటో యూనియన్ సభ్యుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గనబోయిన వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎస్ కే కరీం, ఎస్ కే షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా మరిపల్లి జహంగీర్, సహాయ కార్యదర్శి దొంకేన శేఖర్, కోశాధికారి నీరుడి శేఖర్ ఎన్నికయ్యారు. యూనియన్ అధ్యక్షుడు గనబోయిన వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గనబోయిన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి మండలం కనుముకుల గ్రామానికి చెందిన రైతు కోట చంద్రారెడ్డికి చెందిన రెండు పాడి గేదెలు ఆదివారం విద్యుదాఘాతంతో మృతిచెందాయి. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం వీచిన బలమైన ఈదురుగాలులకు చంద్రారెడ్డి వ్యవసాయ బావి సమీపంలో కరెంట్ వైర్లు తెగి కిందపడ్డాయి. రోజుమాదిరిగానే ఆదివారం ఉదయం చంద్రారెడ్డి బావి సమీపంలో పాడి గేదెలను మేపుతుండగా తెగి కిందపడిన కరెంట్ తీగలను తాకి విద్యుదాఘాతానికి గురై రెండు పాడి గేదెలు అక్కడక్కడే మృతిచెందాయి.

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి చెందింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొక్కలకొండ బీరప్ప తనకున్న పాడి గేదెను తన వ్యవసాయ పొలంలో మేతకు వదిలాడు. గాలి దుమారానికి పొలంలో తెగి పడి ఉన్న విద్యుత్ తీగకు కరెంటు సరఫరా ఉండడంతో పాడి గేదెకు తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

ఆలేరు: ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటన ఆలేరు హైవేపై గల సాయిబాబా టెంపుల్ వద్ద ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టకు చెందిన ఆర్టీసీ బస్సు ఆలేరు నుంచి ఆదివారం రాత్రి సుమారు 7గంటలకు బయల్దేరింది. బస్సులో 40మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఆలేరు హైవేలోని సాయిబాబా దేవాలయం సమీపంలో ఉన్న యూటర్న్‌కు చేరుకుంది. అదే సమయంలో హైదరాబాద్‌కు వెళ్తున్న లారీ యూటర్న్ వద్ద బస్సును దాటి ముందుకెళ్తుండగా.. లారీ వెనుక భాగం బస్సు ఎడమ వైపు ముందు భాగాన్ని ఢీకొట్టింది. ఆ సమయంలో పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కన నిలిపివేశాడు. ప్రయాణికులెవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంతో హైవేలో కాసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. గ్రామస్తుల శ్రమదానం



సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోస్తున్న గ్రామస్తులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గ్రామస్తులు ఇక్కట్లకు గురవుతున్నారు. విస్తరణలో భాగంగా గ్రామంలో సీసీ రోడ్డును పాత రోడ్డుపై 12 ఇంచుల ఎత్తుతో నిర్మించారు.రోడ్డు నిర్మించి రెండు వారాలు గడిచినా ఇరువైపులా మట్టి పోయలేదు.దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో గ్రామస్తులే ఎవరికి ఇళ్ల ఎదుట వారు మట్టి నింపుతున్నారు. సీసీ రోడ్డు ఎక్కిది గాలంటే నరకం చూస్తున్నామని, శ్రమదానంతో సమస్యను పరిష్కరించుకున్నట్లు తెలిపారు.